నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
13-05-2025
పేజీలు: 02



## రష్యా మరో ఆఫర్.. భారత్‌కు ఎస్-500?

పాక్ డ్రోన్లు, యుద్ధవిమానాలను ఎస్-400తో తిప్పికొట్టిన భారత్‌కు మరింత ఆధునికమైన ఎస్-500 రక్షణ వ్యవస్థను రష్యా ఇవ్వాలని ప్రతిపాదించినట్టు సమాచారం. ఈ వ్యవస్థను భారత్‌లోనే తయారుచేయాలని రష్యా ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రక్షణ నిపుణులు దీనిపై సోషల్ మీడియాలో చెబుతుండగా, ఇరు దేశాల నుంచి అధికారిక ధృవీకరణ మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ఇది భారత్ రక్షణ శక్తిని మరింతగా పెంపొందించే అవకాశముంది. అంత ప్రమాదకరమైన ఎస్ 500 మిస్సైల్ సిస్టం తీసుకువస్తుంది ఇండియా. రష్యా ప్రతిపాదించిన ఈ మిస్సెల్ ను ఇండియా లోనే తయారు చేయాలని అనుకుంటున్నారట. ఈ మేరకు ఇండియాకు ఆఫర్ కూడా ఇచ్చింది రష్యా. దీంతో.. అతి త్వరలోనే ఎస్ 500 మిస్సెల్ సిస్టన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఎస్ 400 మిస్సెల్ సిస్టం... పవర్ 600 కిలోమీటర్ల పరిధి ఉంటుంది. ఆ పరిధిలో ఉన్న శత్రువులను మట్టి కరిపిస్తుంది. అయితే ఈ ఎస్ 500 మిస్సెల్ 3000 కిలోమీటర్ల వరకు పనిచేస్తుందని చెబుతున్నారు. ఈ మూడు వేల కిలోమీటర్ల రేంజ్ లో ఉన్న శత్రువులను మట్టికరిస్తుంది ఎస్ 500 మిస్సెల్. అంటే ఈ లెక్కన పాకిస్తాన్ భూస్థాపితం కావడం గ్యారెంటీ అంటున్నారు. ఈ మిస్సెల్ హైపర్సోనిక్ క్రూయిస్ మిస్సెల్, విమానాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని చెబుతున్నారు. అటు పాకిస్తాన్ వాడుతున్న చైనా అలాగే టర్కీ డ్రోన్లు ఏ మాత్రం పనిచేయడం లేదన్న సంగతి తెలిసిందే.



## గోవింద కోటి రాసేవారికి వీఐపీ బ్రేక్ దర్శనం

నేటి యువతని సనాతన ధర్మంవైపు నడిపించడానికి, ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సరికొత్త ఆలోచనతో భక్తుల ముందుకు వచ్చింది. రామ కోటి తరహాలో గోవింద కోటి రాసే భక్తులకు వారి కుటుంబ సభ్యులతో సహా శ్రీవారిని బ్రేక్ దర్శనం చేసుకునే వీలుని కల్పిస్తోంది. అయితే గత ఏడాది ఏప్రిల్ లో గోవిందకోటి నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన కీర్తన పూర్తి చేసింది. బెంగళూరులో ఇంటర్ చదివిన కీర్తన 10,01,116 సార్లు గోవింద నామాలు రాసి టీటీడీకి ఆ పుస్తకాలను సమర్పించింది. దీంతో టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కల్పించింది. ఆనంతరం కీర్తన తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకుంది. తర్వాత మరో ఇద్దరు భక్తులు గోవింద కోటి నామాలు రాసి కోనేటి రాయుడిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్నట్లు టీటీడీ అధికారులు చెప్పారు. వాస్తవానికి ఈ గోవింద కోటిని రెండేళ్ళ క్రితమే టీటీడీ ప్రవేశ పెట్టింది.. అయితే దీని గురించి భక్తులకు పెద్దగా తెలియలేదు.

గోవింద కోటిని ఎలా రాయాలంటే

కొండల్లో వెలసిన కోనేటిరాయుడిని బ్రేక్ దర్శనం చేసుకోవాలని కోరుకునే భక్తులు గోవింద కోటి రాయాలి. గోవింద నామాన్ని రాసే భక్తుల కోసం టీటీడీ కొన్ని నియమ నిబంధనలు కూడా పెట్టింది. ఈ గోవింద కోటి ఎలా రాయాలి ? ఈ పుస్తకాలను ఎక్కడ తీసుకోవాలి సూచించింది. గోవింద కోటి పుస్తకం రాసే భక్తులకు 25 ఏళ్లు, లేదా అంతకంటే తక్కువ వయసు ఉండాలి. 25 ఏళ్ళ తక్కువ వయసున్న భక్తులు మాత్రమే ఈ గోవింద కోటి రాసేందుకు అర్హులు. 10,01,115 సార్లు గోవింద కోటి రాయాలి. గోవింద కోటి పుస్తకాలు టీటీడీ సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్ లైన్‌లో మాత్రమే లభిస్తాయి. ఒకొక్క పుస్తకంలో రెండు వందల పేజీలు ఉంటాయి. ఒకొక్క పుస్తకంలో 39,600సార్లు గోవింద నామాలు రాయాల్సి ఉంటుంది. ఇలా 10,01,116 గోవిందకోటి నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు కావాల్సి ఉంటాయి.





# అదంపూర్ ఎయిర్‌బేస్‌కు మోదీ

'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పించిన పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పిన తర్వాత, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం(మే 13) పంజాబ్‌లోని అడంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఇక్కడ భారతీయ వైమానిక సైనికులను కలిశారు. భారత సైనికుల గుండె ధైర్యాన్ని మెచ్చుకున్నారు. యావత్ భారతావని భారత సైన్యం ఉంటే ఉందని భరోసా ఇచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం ఆదంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఆయన వైమానిక దళంలోని వీర సైనికులతో సంభాషించారు. ఈ సమయంలో, వైమానిక దళ సిబ్బంది ప్రస్తుత పరిస్థితి గురించి ప్రధాని మోదీకి వివరించారు. మోదీ పర్యటనకు సంబంధించిన అనేక చిత్రాలు వెలువడ్డాయి. ఒక చిత్రంలో, ప్రధాని మోదీ వెనుక ఒక భారతీయ యుద్ధ విమానం కనిపిస్తుంది. దానిపై శత్రు పైలట్లు ఎందుకు సరిగ్గా నిద్రపోలేకపోతున్నారు ? అని రాసి ఉంది. అంతకుముందు మే 12న ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమయంలో ఆయన పాకిస్తాన్-భారత్ మధ్య వివాదం గురించి వివరించారు. భారత సైన్యాన్ని ప్రశంసిస్తూ, మన సైన్యం పాకిస్తాన్, ఉగ్రవాదులకు తగిన సమాధానం ఇచ్చిందని ఆయన అన్నారు. దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించే రెండవ రోజు, అంటే మే 13న, ఆయన తెల్లవారుజామున ఆదంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఇక్కడ ఆయన ఆర్మీ సిబ్బందిని కలుసుకుని ఆపరేషన్ గురించి కూడా చర్చించారు. ఈ సమయంలో, ప్రధాని మోదీ సైనికులతో ఫోటోలు దిగారు.అయితే ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. ఈ ఉదయం AFS అదంపూర్ వెళ్లి మన ధైర్యవంతులైన వైమానిక యోధులను, సైనికులను కలిశానని ప్రధాని మోదీ తెలిపారు. ధైర్యం, దృఢ సంకల్పం, నిర్భయానికి ప్రతిరూపంగా నిలిచే వారితో ఉండటం చాలా ప్రత్యేకమైన అనుభవం అన్నారు. మన దేశం కోసం మన సాయుధ దళాలు చేసే సాహసానికి భారతదేశం ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.





చార్మినార్ వద్ద అందగత్తెల హెరిటేజ్ వాక్..

## భారీ భద్రతా ఏర్పాట్లు

హైదరాబాద్ చార్మినార్ వద్ద మంగళవారం ప్రత్యేక కార్యక్రమంగా "సుందరీమణుల హెరిటేజ్ వాక్" నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విశేషమైన ఏర్పాట్లు చేశారు. చార్మినార్ పరిసర ప్రాంతాలు, ముఖ్యంగా చౌమహల్లా ప్యాలెస్ వద్ద కట్టుదిట్టమైన భద్రతను అమలు చేశారు. ఈ కార్యక్రమం కోసం మొత్తం 2,500 మంది పోలీసులు భద్రతా పనుల్లో నిమగ్నమయ్యారు. అదనంగా 600 మంది ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కోసం మోహరించగా, లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్), స్పెషల్ పోలీస్ యూనిట్లు మరియు షీ టీమ్స్ బృందాలు కూడా ఈ భద్రతా ఏర్పాట్లలో భాగమయ్యాయి. ప్రత్యేక అతిథుల రాకపోకలు, పెద్ద ఎత్తున ప్రజల హాజరుతో కూడిన ఈ వారసత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకున్నారు.



## డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకున్న నాగార్జున

ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున మంగళవారం ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా కార్యాలయానికి (ఆర్టీఏ) వచ్చారు. ఆయన తన డ్రైవింగ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకోవడానికి (రెన్యువల్) అక్కడికి వెళ్లారు. ఆర్టీఏ కార్యాలయంలో నాగార్జున సాధారణ పౌరుడిలా తన పనిని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఫోటోలు దిగి, అవసరమైన పత్రాలపై సంతకాలు చేశారు. ఆర్టీఏ సిబ్బంది కూడా తమ అభిమాన నటుడిని కార్యాలయంలో చూడటంతో సంతోషం వ్యక్తం చేశారు. నాగార్జున వారితో సెల్ఫీలు దిగి, కొంతసేపు సరదాగా మాట్లాడారు. నాగార్జున వస్తున్న విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు కొందరు ఆర్టీఏ కార్యాలయానికి చేరుకున్నారు. వారిని నిరాశపరచకుండా వారితో కూడా నాగార్జున ఫోటోలు దిగారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిందని, అందుకే రెన్యువల్ కోసం వచ్చానని తెలిపారు.



## ముద్దుగుమ్మ ఆండ్రియా

ఇండస్ట్రీలో చాలా మంది మల్టీ టాలెంటడ్ హీరోయిన్స్ ఉన్నారు. వారిలో ఆండ్రియా జెరెమియా ఒకరు. ఈ ముద్దుగుమ్మ నటి, గాయని, సంగీత స్వరకర్తగా దూసుకుపోతుంది. ఈ క్రేజీ బ్యూటీ ప్రధానంగా తమిళం, తెలుగు, మలయాళం సినిమాల్లో నటిస్తూ, మరో వైపు గాయనిగా కూడా గుర్తింపు పొందింది. 2005లో తమిళ చిత్రం కందా నాల్ ముదల్ ద్వారా నటిగా అడుగుపెట్టింది ఆండ్రియా జెరెమియా, కానీ ఈ ముద్దుగుమ్మకు గుర్తింపు తెచ్చిన చిత్రం 2007లో విడుదలైన పచైకిలి ముత్తుచరం. ఈ సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఈ భామ. విశ్వరూపం (2013), తరమణి (2017), అవళ్ (2017), వడ చెన్నై (2018), అరణ్మనై 3 సినిమాలతో పాటు దళపతి విజయ్ నటించిన మాస్టర్ సినిమాలోనూ కనిపించి ఆకట్టుకుంది. ఈ చిన్నదాని నటనకు అందానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ అమ్మడు తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసింది. నాగ చైతన్య, సునీల్ కలిసి నటించిన తడాఖ సినిమాలో మెరిసింది.

## వల్లభనేని వంశీకి నిరాశ.. మరోసారి రిమాండ్ పొడిగింపు

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఇవాళ రిమాండ్ ముగిసింది. మంగళవారం ఉదయం పోలీసులు ఆయనను విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ప్రవేశపెట్టారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు ఆయనకు బుధవారం వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయనను పోలీసులు మళ్లీ జిల్లా జైలుకు తరలించారు.కాగా, ఇదే కేసులో వంశీతో పాటు వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వారి రిమాండ్ నేటితో ముగియడంతో ఇవాళ మళ్లీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ రేపటి వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కేసులో పరారీలో ఉన్న మరికొంత మంది కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. మరోవైపు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీకి విజయవాడలోని సీఐడీ కోర్టు మే 21 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసివ విషయం తెలిసిందే.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
EVENING EDITION 4PM

# పాక్ ఊసరవెల్లి...: బలోచ్ లిబరేషన్ ఆర్మీ




పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర సైనిక ఘర్షణ కొనసాగిన విషయం అందరికీ తెలిసిందే. దాదాపు 18 రోజుల తర్వాత ఈ పరిస్థితులకు ఉద్వాసన పలుకుతూ.. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి. ఇలాంటి సమయంలోనే పాక్‌లోని బలోచ్ లిబరేషన్ ఆర్మీ సంచలన కామెంట్లు చేసింది. ముఖ్యంగా భారత దేశాన్ని హెచ్చరిస్తూ.. పాక్‌తో జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. దాయాది దేశం ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందని.. కాల్పులు విరమణ కూడా యుద్ధ వ్యూహంలో ఓ భాగమేనని వివరించింది. ఏమాత్రం ఆద మరిచినా.. పాకిస్థాన్ భారత్‌ను నాశనం చేసేందుకు చర్యలు చేపడుతుందని పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడితో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ భారత్.. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులే ఈ పని చేశారని గుర్తించింది. ఈక్రమంలోనే ఓవైపు దౌత్యపరంగా ఇబ్బందులు పెడుతూ మరోవైపు క్షిపణి దాడులు చేసింది. కేవలం ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేయగా.. పాక్ సైతం ప్రతిదాడులకు పాల్పడింది. ఇలా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా మే 10వ తేదీ రోజు కాల్పుల విరణకు అంగీకరించాయి. కానీ గంట కూడా కాకముందే పాకిస్థాన్ మళ్లీ కుక్కతోక వంకరే అన్నట్లుగా ప్రవర్తించి దాడులు చేసింది. విషయం గుర్తించిన భారత్ వెంటనే అప్రమత్తమై వాటిని అడ్డుకుంటూ గట్టిగా బదులిచ్చింది. ఇక ఆదివారం రోజు మళ్లీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. అయితే ఈ ఒప్పందంపై తాజాగా పాక్‌లోని బలోచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాక్ ఊసరవెల్లి మాటలను భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని చెప్పింది. పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదర భావం ప్రవచనాలు అన్నీ మోసపూరితం అయినవేనని స్పష్టం చేసింది. ఇవన్నీ యుద్ధ వ్యూహంలో భాగమేనని.. తాత్కాలిక ఉపాయం కోసమే పాక్ ఇలా కాల్పుల విరమణకు ముందుకు వచ్చిందని హెచ్చరించింది. ఏమాత్రం ఆద మరిచినా, పాక్ మాటలు నమ్మినా భారత దేశం నట్టేట మునగక తప్పదని సూచించింది. ఇదిలా ఉండగా బలోచ్ లిబరేషన్ ఆర్మీ గత కొంత కాలంగా సొంత దేశమైన పాక్‌పైనే తిరగబడుతోంది. తమకు స్వాతంత్రం కావాలని, ప్రత్యేక దేశంగా మారాలనుకుంటున్నామని చెబుతోంది. పాక్ సైనికులపై దాడులు కూడా చేసి అనేక మందిని చంపింది. భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ తమకు సాయం చేయమని ప్రధాని మోదీని కూడా కోరింది. అయితే ఫారిన్ ప్రాక్సీ అంటూ తమపై వస్తున్న ఆరోపణను తాజాగా తోసిపుచ్చుతూ.. తామేమీ కీలు బొమ్మలం కాదని తేల్చి చెప్పింది. తమ ప్రాంతానికి చెందిన ప్రస్తుత, భవిష్యత్తు సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో తమకు సరైన స్థానం ఉందని వివరించింది. తమను తాము డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా కూడా అభివర్ణించుకుంది.

# కాంగోలో వరద బీభత్సం.. 120 మంది ప్రాణాలు కోల్పోయారు



ఆఫ్రికా ఖండంలోని కాంగో దేశం తీవ్ర వర్షాలతో కుదేలైంది. సుడ్‌కివు ప్రావిన్స్‌లో ఉన్న కసబా గ్రామంలో జరిగిన ఈ దుర్ఘటనలో కనీసం 120 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా కసబా నదిలో ప్రవాహం తీవ్రంగా పెరిగి, గ్రామాన్ని పూర్తిగా ముంచెత్తింది. వరద నీటి ఉద్ధృతి అంతలా ఉందని, ప్రజలు పరుగులు పెట్టే లోపే చాలా ఇళ్లు నీట మునిగాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా మృతి చెందినట్లు సమాచారం. అలాగే, 28 మంది గాయపడగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. సహాయ బృందాలు గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాయి. వరదలు 150కిపైగా ఇళ్లను పూర్తిగా ధ్వంసం చేయడంతో, అనేక మంది నిరాశ్రయులయ్యారు. గ్రామంలోని చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పునరుద్ధరణ పనులు ప్రారంభించినప్పటికీ, దారి ముంచిన వరదలు సహాయక చర్యలను ప్రతిబంధిస్తున్నాయి. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి. బాధితులకు తాత్కాలిక ఆశ్రయం, ఆహారం, ప్రాథమిక వైద్యం అందించేందుకు యత్నిస్తున్నారు.

## బుర్కినా ఫాసోలో జిహాదీల ఊచకోత..
# 100 మంది మృతి




అంతర్యుద్ధంతో సతమతమవుతున్న పశ్చిమాఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో మళ్లీ హింస చెలరేగింది. దేశ ఉత్తర ప్రాంతంలో అల్‌ఖైదాకు చెందిన జిహాదీలు ఊచకోతకు పాల్పడ్డారు. జిహాదీ గ్రూప్ జరిపిన దాడిలో వంద మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది సైనికులు, కార్మికులు, స్థానికులు ఉన్నట్లు తెలిసింది. ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా నివేదించింది. ఉత్తర బుర్కినా ఫాసోలోని కీలకమైన జిబో పట్టణంతో పాటు అక్కడి సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్న జిహాదీలు ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఏకకాలంలో దాదాపు ఎనిమిది ప్రాంతాల్లో దాడులకు తెగబడ్డారు. డజిబో ప్రాంతంలో ప్రధానంగా ఆ దాడులు జరిగాయి. సైనిక శిబిరాలు, కీలక స్థావరాలే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 100 మందికిపైగా మరణించారు. ఈ దాడులు తమ పనే అని అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నస్ర్ అల్ ఇస్లాం వల్ ముస్లిమీన్ (జేఎన్ఐఎం) అనే జిహాదీ గ్రూప్ ప్రకటించుకుంది.

# అత్యంత కలుషిత నగరాల్లో ఢిల్లీకి ఐదో స్థానం



ఏప్రిల్ మాసంలో దేశంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ ఐదో స్థానంలో నిలిచింది. వేసవిలోనూ ఢిల్లీ ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందడం లేదని స్పష్టమవుతున్నది. వేసవిలోనే ఈ పరిస్థితి ఇలా ఉంటే శీతాకాలంలో మరెలా ఉంటుందనేదానికి అద్దం పడుతున్నది. అదే సమయంలో 80శాతం రోజుల్లో కాలుష్యం సాధారణ స్థాయిలోనే ఉంది. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ ఇటీవలి నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది.దేశంలోని 273 నగరాల్లో 248 (90శాతం) ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే చాలా ఎక్కువ కాలుష్య స్థాయి ఉందని నివేదిక పేర్కొంది. 248 నగరాల్లో 227 జాతీయ ప్రమాణాల ప్రకారం పీఎం 2.5 స్థాయిని కలిగి ఉన్నాయి. మరో వైపు ఏప్రిల్ నెలలో ఢిల్లీ సగటు PM 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 119 మైక్రోగ్రాములుగా ఉన్నది. ఈ PM 2.5 స్థాయి ఆరోగ్యానికి మాత్రమే ప్రమాదకరమేమీ కాదు కానీ.. ఈ కాలుష్య స్థాయిలో ఎక్కువ కాలం జీవించడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. దేశంలోని పది అత్యంత కలుషిత నగరాల్లో సివాన్, రాజ్‌గిర్, ఘజియాబాద్, గురుగ్రామ్, హాజీపూర్, బాగ్‌పత్, ఔరంగాబాద్, ససరాం నగరాలు ఉన్నాయి. ఇందులో బీహార్ నుంచే ఐదు నగరాలు, ఉత్తరప్రదేశ్ నుంచి రెండు, అస్సాం, హర్యానా, ఢిల్లీ నుంచి ఒక్కొక్క నగరం ఉన్నది. ఈ సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో కాలుష్య స్థాయి చాలా ఎక్కువగా ఉందని, మిగిలిన రోజుల్లో సంవత్సరం కాలుష్యాన్ని నియంత్రించినప్పటికీ, అది ఇప్పటికీ వార్షిక సగటు ప్రమాణాల కంటే ఎక్కువగా ఉంటుందని నివేదిక స్పష్టం చేస్తుంది.

# ఐపీఎల్ 2025 రీషెడ్యూల్ వచ్చేసింది




భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రికత్తలతో వాయిదా పడ్డ ఐపీఎల్ 2025 పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 17 నుంచి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను కూడా నిర్వహించనున్నారు. అయితే, మళ్లీ మొదటి నుంచి నిర్వహిస్తారా? లేకపోతే ఆగిపోయినప్పటి నుంచి దానిని నిర్వహిస్తారా? అనే విషయంపై క్లారిటీ లేదు. మొత్తంగా ఇక 13 లీగ్ దశ మ్యాచ్‌లు.. నాలుగు ప్లే ఆఫ్స్‌లు జరగనున్నాయి. మే 17న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో టోర్నీ పునఃప్రారంభం కానుంది. వాస్తవానికి ఆర్సీబీ, లక్నో మ్యాచ్‌కు ముందు టోర్నీ వాయిదా పడింది. కానీ రీషెడ్యూల్‌లో మాత్రం ఈ మ్యాచ్ చివరి లీగ్ మ్యాచ్‌గా ఉంది. మొత్తంగా ఆరు వేదికల్లో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. బెంగళూరు, జైపుర్, ఢిల్లీ, ముంబై, లక్నో, అహ్మదాబాద్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. ఆర్సీబీ, కేకేఆర్ మధ్య జరిగే మ్యాచ్ బెంగళూరులో జరగనుంది. ఇక మే 29 క్వాలిఫయర్- 1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ - 2, జూన్ 3న ఫైనల్ జరగనుంది. లీగ్ దశలో మిగిలిన 13 మ్యాచ్‌లకు వేదికలు ఖరారు చేసినా.. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలు ఇంకా ఖరారు చేయలేదు. రెండు ఆదివారాలు డబుల్ హెడర్ మ్యాచ్‌లు ఉంటాయి. తొలుత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వేదికల్లోనే మ్యాచ్‌లు నిర్వహిస్తారని ప్రచారం జరిగింది. కానీ రీషెడ్యూల్‌లో చెన్నై, హైదరాబాద్‌లకు ఒక్క మ్యాచ్ కేటాయించలేదు. బెంగళూరులో కేవలం ఒకే మ్యాచ్ జరగనుంది.ఇక ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో గుజరాత్ టైటాన్స్ అగ్రస్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో ప్లేసులో, పంజాబ్ కింగ్స్ మూడు, ముంబై ఇండియన్స్ నాలుగో ప్లేసులో ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌లు ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఇప్పటికే నిష్క్రమించాయి.

# సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు విడుదల



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 12వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం సీబీఎస్ఈ బోర్డు వీటిని విడుదల చేసింది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చూసుకోవచ్చు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. దాదాపు 16 లక్షలకుపైగా విద్యార్థులు సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందులో 88.39 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 1.15 లక్షలకు పైగా విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించగా.. 24,000 మందికిపైగా విద్యార్థులు 95 శాతానికి పైగా మార్కులు సాధించినట్లు వివరించారు. విద్యార్థులు తాము సాధించిన స్కోరును cbse.gov.in, https://cbseresults.nic.in/ వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. మరోవైపు సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలపై స్పష్టత లేదు.

# కరిష్మా అందాలు



టాలీవుడ్ ఆడియన్స్‌కు కరీష్మా కపూర్ తెలుసు. కొందరు కరీనాకు అక్క అని చెబుతారు. ఈవిడ పేరు కూడా కరీష్మా. కానీ, ఇంటి పేరు కపూర్ కాదు... తన్నా! బికినీలో ఆవిడ లేటెస్ట్ ఫోటోలు చూడండికరీష్మా తన్నా... బహుశా తెలుగులో ఆమె గురించి తెలిసిన ప్రేక్షకులు తక్కువ. హిందీ టీవీలో వెరీ పాపులర్. సినిమా ప్రేక్షకులకు కూడా ఆమె తెలుసు. మరి, ఆవిడ వయసు ఎంతో తెలుసా?ప్రజెంట్ కరీష్మా తన్నా వయసు 40 ఏళ్ళు. నాలుగు పదుల వయసులో బాడీని ఇలా మైంటైన్ చేయడం అంటే మహిళలకు ఫిట్నెస్ ఇన్స్పిరేషన్ ఇవ్వడమే. మేజర్ ఫిట్నెస్ గోల్స్ సెట్ చేస్తున్న ఆవిడ ఇప్పుడు స్పెయిన్ లో ఉన్నారు. అక్కడ హాలిడే టూర్ నుంచి ఈ ఫోటోలు షేర్ చేశారు.